# పడమటి సూర్యోదయం





ఐతా చంద్రయ్య

# పడమటి సూర్యోదయం

(నవల)

వెలుగు మాస పత్రిక సీరియల్

- ఐతాచంద్రయ్య

జాతీయ సాహిత్య పరిషత్తు

సిద్ధిపేట

# PADAMATI SURYODHAYAM

## By ITHA CHANDRAIAH

128th Publication of Jatheeya Sahitya Parishad Siddipet.

First Edition 2010
Copies 500
Rights - Reseived with the Author

**Copies Can behad from :**

1. **ITHA CHANDRAIAH**
   H.No. 4-4-11, Sherpura,
   Siddipet - 502103
   Dist. Medak
   M : 9391205299

2. **Vishalandhra Publishing House**
   4-1-435, Bank Street
   Hyderabad - 500 001.

3. **Sahithya Nikethan**
   3-4-852, Barkatpura
   Hyderabad - 500 027.

Cover Page Art : DORAVETI

Type Schoop : **Sunshine Graphics**
Ramnagar, Hyderabad.
Cell : 9000003370-64599977

Preinted at : -

Hyderabad.

# మా మాట

శ్రీ ఐతా చంద్రయ్య గారు పేరున్న రచయిత వారి కథా సాహిత్యం, నవలా సాహిత్యం పై విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలవుతున్నాయి.

వారి కలం నుండి జాలువారి వెలుగు పత్రికలో సీరియల్‌గా వచ్చిన ఈ "పడమటి సూర్యోదయం" మా జాతీయ సాహిత్య పరిషత్తు- సిద్ధిపేట వెలువరిస్తున్న 128వ పుస్తకము. తెలుగు పాఠకలోకానికి కిది మా కానుక.

**అమ్మన చంద్రారెడ్డి**
అధ్యక్షుడు
జాతీయ సాహిత్య పరిషత్తు
సిద్ధిపేట 502103

# ఒక్క నిమిషం....

మరో శతాబద్దములో మన దేశములో సామాజిక పరిస్థితి ఎలా గుంటుంది? ఒక ఊహా చిత్రాన్ని నవలగా రాయగా, వెలుగు, మాస పత్రిక వారు సీరియల్‌గా ప్రచురించారు. వారికి ధన్యవాదాలు.

అడగ్గానే పుస్తకముగా మలిచి డి.టి.పి. చేసిచ్చిన చి॥ సాయిరాము (సన్‌శైన్ గ్రాఫిక్స్ అధినేత) కు ఆశీస్సులు.

చిత్రకారులు ఆత్మీయులు శ్రీ దోరవేటికి ధన్యవాదాలు.

- ఐతాచంద్రయ్య

# పడమటి సూర్యోదయం

**"అత్తలేని అల్లుడుత్తము దమ్మా ఓలమ్మా"**
అల్లుడులేని అత్త అదృష్టమేనమ్మా?...
అహూఁ...ఊహూఁ..."

కాలగమనములో కలియుగము. కలియుగములో కలిపురుషుని మాయాజాలము.మాయాజాలములో ముప్పైగజాల, మూడంతుస్తులమేడ. మేడలో ఓమూల...

ఎటుకొలిచినా మూడు గజాలు లేని మోడ్రన్ కిచెన్... అంటే... వంటిల్లు. వంటిల్లు నిండా - ఇరవై రెండో శతాబ్దములో మగవాడి తలరాతలా వంకలు తిరిగిన షెల్ఫులు. పెద్ద షెల్ఫు మధ్యలో మురిసిపోతున్న మురుకుల డబ్బా. డబ్బా మీద ... ఎటుకొలిచినా పదంగుళాలు లేని పోర్టబుల్ టెలివిజన్. రంగుల టెలివిజన్ తెరమీద కాళ్లూచేతులు అష్టవంకర్లు తిప్పుతూ కుప్పిగంతులు వేస్తున్న యువతీ యువకులు. ఒంటికి అంటుకుపోయిన జీన్స్ పాంటు ఇన్‌షర్ట్‌లతో నలుగురు యువతులు, ఒంటినిండా వదులు లాల్చీ, పాయిజా మాలతో ఇద్దరు నవయువకులు... జానపద రీతిలో సాగుతున్న పాట కను గుణంగా అత్తా, అల్లుళ్లను గుర్తుచేస్తూ సాంప్రదాయ నృత్యం చేస్తున్నారు.

ఘుమఘుమ వాసనలు విరజిమ్ముతున్న కూరల్లో పోపు పెడుతున్న దేవీదాసు చూపులు కొన్ని క్షణాలు టెలివిజన్ తెర కతుక్కుపోయినై. దీపావళి బాంబుల్లా టపటప లాడ్తున్న పోపుగింజల శబ్దాలకు జడుసుకుని మళ్లీ తన పనిలో లీనమయాడు.

స్వీట్సు, హాట్స్ చెయ్యడ మప్పటికే పూర్తయింది. గుత్తి వంకాయ కూర కూడా పూర్తయిపోతోంది. ఉల్లాసంగా ఉంది. మరి కాస్సేపు టీ.వీ. చూస్తూ బృందగానం వినాలన్పించింది.

"ఏమయ్యా ఇంటాయనా!" మెరుపు లేని ఉరుము. "మన కుర్రా డేడీ.. ఎక్కడా?" చెవి గూబల నదర గొట్టింది. జడుసుకున్నాడు. అది ఖచ్చితంగా... తనతో ముప్పయ్యేళ్ల క్రితం మూడుముళ్లు వేయించుకుని, వెంట ఏడడుగులు నడిపించుకున్న గంగాభవాని పిలుపే. ఎందుకంటే ఇతరుల నెవ్వరినీ అంతప్రేమగా పిలవదు.

పొద్దట్నుంచి ఆఫీసులో కంప్యూటర్ ఫైళ్లతో కుస్తీపట్టి అలిసిపోయి నట్టుంది. సుడిగాలిలా వచ్చేసి

"నీ సుపుత్రుడేడయ్యా? నీళ్ల పాకెట్లు కొనుక్కురమ్మని పంపించావా లేదా?" పంచాయితీ ఎన్నికల్లో పది ఓట్లు గూడా రిగ్గింగ్ చేయించుకోలేని రాజకీయ జీవిలా చిర్రుబుర్రు లాడ్తోంది. భయం పట్టుకుందతనికి.

"నీళ్ల పాకెట్లా? ఇవ్వాళ పాలపాకెట్లతోనే వాటిని గూడా కొనేశాను గదా! ఎందుకైనా మంచిదని నాలుగు పాకెట్లు ఎక్కువనే కొనేశానండీ!" సవినయంగా మనవిచేశాడు.

"మరీ వెధవ ఎక్కడ ఊరేగుతున్నాడటా?" రెట్టించింది. "ఛీఛీ... అన్నీ నాన్న బుద్ధులే.... వెధవకు."

కోటి కోర్కెలు కోటుకు తగిలించుకుని కొత్త పెళ్లి కొడుగ్గా ఈ ఇంట్లో అడుగు పెట్టినప్పట్నుంచి గుమనిస్తున్నాడు దేవీదాసు. అనాటినుండి ఈనాటి వరకు భార్య తరహాయే అంత. ఆఫీసు నుండి రాగానే మంగలంలో మక్క పేలాల్లా ఎగిరెగిరి పడుతుంది. కాసింత చిరునవ్వు పులుముకుని వేడి కాఫీ కప్పు చేతికందించగానే ఐసై పోతుంది. వెంటనే ముఖపద్మము

రేకులు రేకులుగా విచ్చుకుంటుంది. "పుణ్యం కొద్ది పూబోణి, పాపం కొద్ది పరిహాసము.. అని ఊరకే అన్నారా.. ఈనాటి సతీవ్రతులు.

పిల్లల్ని అల్లారుముద్దుగా పెంచిపోషిస్తూనే ఆవిడకన్నీ అమర్చి పెట్టాలి. ఆదేశాలను తు.చ. తప్పకుండా అమలు పరుస్తూ పెళ్లాం కనుసన్నల్లో మెదలాలి. ఉత్తమొగుడు కాదు, ఉత్తమోత్తముడని ఇరుగు పొరుగు ఆడవాళ్ళతో అనిపించుకోవాలి.

రాకెట్ వేగంతో పరుగెడుతున్న కాలంతో పోటీ పడుతూ సూర్యుని కంటే ముందే నిద్రమత్తు వదిలించుకోవాలి. అప్పుడనిపిస్తుంది... మగ పుట్టుక పుట్టేకంటే మహారణ్యం మధ్యలో మానై పుట్టడమే మేలని. గత రెండు శతాబ్దాల్లోనే నయం... మగవాడే ఏ ఉద్యోగమో, వ్యాపారమో చేసి భార్యా పిల్లన్నీ పోషించే వాడట! వంటపని, ఇంటిపనులన్నీ ఆడవాళ్లే చూసుకునే వారట! స్త్రీవాద సాహిత్యోద్యమ కారులైతే ఆడవాళ్లు వంటింటి కుందేళ్లుగా మారిపోయారని కథలు, కవితలు రాసే వారట. వేదకాలం నుండి వచ్చిన పురుష స్వామ్యం మొనగాళ్లు అనుకునే మగవాళ్ల అతి ఉదారత్వం వల్లనే మటుమాయమైంది... లేకపోతే ఆడవాళ్లకు అన్ని రంగాల్లో రిజర్వేషన్లు, చట్ట సభల్లో గూడా సగం సీట్లు కావాలని వాదించి... ఆతర్వాత ఈ శతాబ్దంలో ఇలా చతికిలపడి పోయేవారా!

మాయదారి కాలమొచ్చింది. ఈ శతాబ్దంలోనే మగవాడు నూటికి నూరు పాళ్లు వంటింటి కుందేలై పోయాడు. వామనునికి మూడడుగుల జాగా దానమిచ్చి మొత్తానికి మునిగిపోయిన బలిచక్రవర్తి లాగైపోయాడు. ఆనాడు మగవాడే స్త్రీల ప్రత్యేక హక్కులన్నింటినీ సమర్థించాడు. మరిన్ని హక్కుల కోసం ఉద్యమించిన మహిళాలోకమ్మీద అవసరాన్ని మించి, అధికసానుభూతి చూపించి తన ఉనికికే ప్రమాదం తెచ్చుకున్నాడు...

దేవీదాసు మనోయవనికపై గతవైభవం ముసలి గద్దలా రెక్కలు విప్పింది. చూపులు కిటికీలోంచి బయటపడ్డాయి.

"అయ్యో... అదేమిటీ? ఆ చూపు లేమిటటా? బెల్లంగొట్టిన రాయి లాగా... మాట రావడం లేదా?" భార్య గంగాభవాని గరిటలాక్కుంది చేతి లోంచి. ఆలోచనలు చెల్లాచెదరైపోయినై.... ఉలిక్కిపడి చేతులు కట్టుకున్నాడు.

"మన సుపుత్రుడు సుగంధరావు ఇంతకు ముందిక్కడే ఉన్నాడండీ"! సవినయంగా బదులిచ్చాడు.

"వానికీరోజు పెళ్లిచూపులన్న సంగతి గుర్తుందా? పెళ్లి వారొచ్చే టైమయింది బాబోయ్!" గాబరా పడిపోతోంది. అయినా అందంగానే కనబడింది. ఆపుకోలేక నవ్వబోయాడు.

"అయితే... గుండెలమీద కుంపటి లాగున్న కొడుకు పెళ్లి చూపు లంటే నవ్వులాటగా ఉందా?" గురిటెను తిరగేసి చాకులా చూపించింది.

"అబ్బే!" అదిరిపోయాడు." వాని పెళ్లిచూపులనే గదా అన్నం, కూరతో పాటు స్వీటు – హాటు గూడా తయారు చేసి ఉంచాను." తువ్వాలుతో నుదటి చెమట అద్దుకున్నాడు.

హారి భగవంతుడా! ఈయనతో సంసారం చెయ్యడమంటే గతుకుల రోడ్డుమీద రైలు ప్రయాణం లాగుంది. ఏదో పాపం! తెలివిగల మగపోగు గదాని దయదలిచి.. నేటి ఆచారం ప్రకారం తనపేరు చివర నా పేరు తగిలించుకోకున్నా మిన్నకున్నాను. ఇప్పుడెట్లా.. ఏంచెయ్యాలి? ఆ వెధవ నెక్కడని వెతకాలి? ఎన్నిసార్లు సెల్‌ఫోన్ రింగ్ ఇచ్చినా కట్ చేస్తున్నాడు.. గంగాభవానిలో కంగారెక్కువైంది. బీ.పీ. పెరిగి పోతోంది.

"మరైతే వాడ్నెక్కడికి పంపించావ్? ఆడపెళ్లివారు బయలు దేరుతున్నామని యస్సెమ్మెస్ మెసేజ్ అందగానే పనంతా వదిలిపెట్టి ఆఫీసు నుండి ఆఘమేఘాల మీద బయలుదేల్దారాను. అమ్మాయి వాళ్ళొచ్చేసరికి వీడు లేకపోతే అభాసుపాలవుతాం..." నిప్పులు దొక్కిన కోతిలా వసారాలో పచార్లు చేస్తోంది.

దేవీదాసు టీ.వీ కట్టేసి బయటికొస్తూంటే అనుమానం ఆవులించింది.

"అమ్మాయోసారి మనబ్బాయిని ఇంటర్ నెట్లో చూసి మాట్లాడింది గదా! పెళ్లిచూపులు గూడా కావాలన్నారా?" ఆవులించిన అనుమానం భార్యముందు బయట పడింది.

గంగాభవాని గంగవెర్రులెత్తిపోయింది.

"అవును మగ మహాశయా! ఓసారి చూసిన మాట వాస్తవమే కాని ఈసారి ప్రత్యక్షంగా చూసి మాట్లాడ్తామని ముందే ఈమెయిల్ ఇచ్చేశారు గదా!"

"ఇంతకీ వాళ్లొస్తామన్నది ఈ రోజేనా?" పెద్ద అనుమానం చిన్నగా వ్యక్తీకరించాడు.

ఇద్దరిదృష్టి క్యాలెండర్ మీద పడింది.

20 జూన్ 2156 ఈ రోజే, అనుమానం లేదు.

"ఈ రోజు కాకపోతే అప్పుడే బయల్దేరుతున్నామని ఎస్సెమ్మెస్ ఎందుకిస్తారు?" ఇద్దరికి వినబడేలా గొణిగింది. బీ.పీ. పెరిగి పోతుందేమో... కళ్లల్లో ఎర్రజీరలు కనబడుతున్నై.

"ఈ రోజే.. నిజమే కానీ... వాణ్ని నేనెక్కడికీ పంపలేదండీ!" కొడుకు మీద కోపమొస్తోంది దేవీ దాసుకు. "పెళ్లీడు కొచ్చిన బడుద్దాయి ఊరుమీద బలాదూర్‌గా తిరుగుతూంటే నలుగురు ఏమనుకుంటారో నన్న బిడియం గూడా లేదాయె. వాడికి పెళ్లామెట్లా దొరుకుతుందో...మన మనసు లెప్పుడు శాంతిస్తాయో! తిరక్క ఆడది తిరిగి మగవాడు చెడిపోతారని ఆ కుర్రకుంకకు ఇంకా తెలీదేమో!... వెధవన్నర వెధవ..." పెళ్లాం చేతిలోంచి మర్యాదగా గరిట లాక్కున్నాడు.

గంగాభవాని గిరుక్కున వెనుదిరిగింది.

బాత్రూంలోకి దూసుకెళ్లి మొహం కడుక్కుని ఫ్రెష్‌గా తయారై వచ్చింది. చంద్రనిప్పుల మీద చల్లని నీటి చుక్కలు పడ్డట్టు మనసు కుదుట బడింది. బాబ్డ్‌హెయిర్ సవరించుకుని బొట్టు అలంకరించుకుంది. అద్దంలో తన మొహం తనకే పీక్కుపోయినట్టు కనిపించిది. ఆనాటి తన అందచందాలు ఎటుబోయెనో! ప్రౌఢదశ దాటకముందే వృద్ధాప్యం తొంగి చూస్తోంది. ఏవిటో! వృద్ధాప్యమనేది మనిషికి శాపం లాంటిది. పైగా... రోజు రోజుకు ఆఫీసులో కంప్యూటర్ల పనితో.. ఫైళ్లు చూడలేక విసుగొచ్చే స్తుంది. క్లర్కులు కంప్యూటర్ల మీద పంజేస్తుంటే తాను నిరంతరం సూపర్‌వైజు చెయ్యాలి. కంప్యూటర్లో తీసిన లెటర్లను గూడా ఆమూలాగ్రం చదివి సంతకం చెయ్యాలి.. మగవాళ్లే నయం. సీటు మీద కుదురుగ్గా కూచుని పంచేసుకుంటారు. ఆడ వారెవ్వ రూ సరిగా పనిజెయ్యరు. పెళ్లికాని అమ్మాయిలైతే కాఫీలకనీ – కాకరకా యలకనీ తెగ తిరుగుతుంటారు. సీటు మీదుంటే పాపం! కంప్యూటర్ ఓ పెనింగ్, క్లోజింగులో మాత్రం కుర్చీ ముందుంటారు...

"....ఇదిగోనండి... కాఫీ!" భర్త చేతిలో కాఫీ కమ్మని వాసనొస్తోంది. ప్రాణం లేచొచ్చింది.

ఈయన చేతిలో ఏముందోగాని కాఫీ కమ్మగా, అమృతం లాగుం టుంది. కాఫీ తయారు చెయ్యడములో ప్రత్యేక శిక్షణ పొందాడేమొ! ప్రేమ రంగరించి అందిస్తాడు. బుగ్గల మీద సిగ్గులు గూడా పొటమరిస్తుంటాయి.

"కాఫీ.. బాగుంది... మన బడుద్దాయికి గూడా ఆ కిటుకేంటో నేర్పితే పెళ్లాం ప్రశంసలందుకుంటాడు గదా!" కప్పు ఇంకా ఖాళీ కాలేదు. ఓరకంటితో చూస్తోంది.

పొద్దు వాటారి పోతోంది.

"గంగాభవాని గారిల్లు ఇదేనాండీ?" గుమ్మం వద్ద అలికిడి. ఎవరో వచ్చి గడప అవతల నుంచున్నారు.

వాళ్ళు పెళ్ళివారే అయుంటారు. మిగిలిన కాఫీ ఒక్క గుక్కలో గొంతులోకి జారుకుంది. ఎందుకైనా మంచిదని పెదాలకు కాసింత చిరునవ్వు అతికించుకుంది. పరుగులా నడిచొచ్చింది. అవును... వారు పెళ్ళివారే.

"ఇదే... ఇదేనండి... రండి లోపలికి. నేనే గంగాభవానిని" చిరు నవ్వు ఇంకొంచెం వికసించింది.

దేవీదాసు గుండె వేగంగా కొట్టుకుంటోంది. ఎన్నో పెళ్ళి చూపుల గండాల నధిగమించి పెద్దకొడుకు మకరందరావుకు పెళ్ళి చేసి, కోడలును చీరె-సారెతో సాగనంపేసరికి తలప్రాణం తోకకొచ్చింది. మకరందరావు మాత్రం పుట్టింటినుండి మెట్టింటికెళ్ళి ఆదర్శ పురుషుడుగా అందరి మన్ననలందుకుంటూ హాయిగా కాపురం చేసుకుంటున్నాడు.

అత్తమామల కనుసన్నల్లో మెదులుతూ భార్య మనసెరిగి మసలుకుంటున్నాడు. ఈ రెండోవాడు సుగంధరావు.... మొండిఘటం. ఓ అమ్మాయి మెడలో మూడు ముళ్ళు వేయించి పంపించాలంటే ముక్కోటి దేవతల దిగి వచ్చేట్టుంది. ఇప్పటికే ఇరవై ఐదుగురమ్మాయిలు పెళ్లిచూపుల

కొచ్చి ఫలహారాలు భోంచేశారు. వానితో మాట్లాడలేక ఈ మెయిల్ పంపిస్తామంటూ వెళ్లారు. ఇంకొందరమ్మాయిలు పెళ్లిచూపులకొస్తామని కూడా రాలేదు. ఇంటర్నెట్ చూపుల్తో... ఇంతే సంగతులన్నారు.

ఒకమ్మాయి...ఇంటిముందు కారు దిగి లోపలికి రాబోతుంటే పక్కింటి అల్లుడు పుటుక్కున తుమ్మేశాడు. అమ్మాయి కాళ్లు చటుక్కున అగి పోయినై.

మరో అమ్మాయి హీరోహోండా దిగి, సెల్‌ఫోన్ స్టైల్‌గా తిప్పుతూ గడపదాకా రాకముందే నల్లపిల్లి అడ్డంగా పరుగెత్తుకెళ్లింది. ఛీపాడు అంటూ ఆ అమ్మాయి అక్కడికక్కడే వెనుదిరిగి హీరోహోండా ఎక్కేసింది. అయినా... కనీసం కారన్నా గతిలేని అమ్మాయి చేతుల్లో అబ్బాయిని పెడితే ఏం సుఖపడ్తాడు? అదీ ఒకందుకు మంచిదే అన్పించింది.

ఇంకో అమ్మాయైతే కారు ముందట్నుంచి శవయాత్ర సాగిపోయినా, అదరకుండా బెదరకుండా వచ్చి గడపదాటబోతుంటే టైట్ పాంటు పర్రున చినిగింది. ఆమెకు ఎక్కడ మండిందో ఏమోకానీ – తప్పంతా ఇంటి గడపదే అన్నట్టుగా చిటపటలాడుతూ వెళ్లి కారు స్టార్టు చేసింది. వెనక్కు తిరిగి చూడకుండా వెళ్లిపోయింది.

ఇప్పుడొచ్చిన అమ్మాయి... అందం సంగతి అటుంచితే.. మారుతి లేటెస్ట్ మోడల్ కారు స్వయంగా డ్రైవ్ చేసుకుంటూ వచ్చింది. గడపదాటి ఇంట్లో ప్రవేశించింది. ఓ గండం గడిచిందంటూ ఊపిరి పీల్చుకున్నారు.

పెళ్లికొడుకు సుగంధరావు అజాపజా లేదింకా. గంగాభవానికి ఒళ్లంతా కారం రాసుకున్నట్టుంది. పైకి మాత్రం పదహారేళ్ల పడుచులా, హుషారుగా కనబడుతోంది. వచ్చిన పెళ్లివారి కెదురేగి తీసుకొచ్చి సోఫాలు చూపించింది.

"మీ ఎస్సెమ్మెస్ అప్పుడే అందింది. వెంటనే బయలుదేరారా?" లాంటి కుశల ప్రశ్నలు వేసింది. అమ్మాయికో కుర్చీ ప్రత్యేకంగా ఏర్పాటు చేయించింది.

ఇద్దరి కళ్లు అమ్మాయి మీదున్నాయి.

శ్యామల వర్ణం దేహఛాయ... పాలరాయిలా నునుపుదేరింది. బరువైతే నూటయాభై కిలోలకు తగ్గదు. నవ్వితేగాని నోరు ఎక్కడుందో కనుక్కోవటం కష్టం. ఒంటికి జీన్‌పాంటు పూర్తిగా అతుక్కుపోయింది. అది ధ్వజస్తంభానికి చుట్టిన గుడ్డలాగుంది. ప్రయాణ బడలికనేమో... మొహం నూనెముంతకాయ లాగుంది. రోమన్ కటింగ్ జుట్టు, చెవులకు లావుపాటి మకర కుందనాలు. స్లీవ్‌లెస్ జాకెట్లోంచి ఉబికొచ్చిన గుండెలు... చూడముచ్చటేస్తుంది.

అమ్మాయికంటే ఆవిడ తల్లి అందంగా ఉంది. చీరకట్టు, పొడగాటి జడ, జడలో పూలదండ.. చేతులెత్తి నమస్కారం చెయ్యాలన్పిస్తుంది.

ముందు ఇల్లు చూస్తామన్నారు. ఇష్టం లేకపోయినా... ఈలోగా సుగంధరావు రావొచ్చు అనుకుని ఇల్లంతా తిప్పి చూపించింది గంగాభవాని. అమ్మాయి... పాంటు జేబులోకి చేతులు పెడుతూంటే... ఏ క్షణాన అది చినిగి పోతుందో ననిపిస్తోంది. ఇల్లంతా చూసొచ్చారు. అమ్మాయి సెల్‌ఫోన్ మోగింది. ఫోన్ మాట్లాడుతూ కుర్చీలో కూలబడింది. కుయ్యోమొర్రో అంటూ కుర్చీ విరిగి నాలుగైదు ముక్కలైంది. సెల్‌ఫోన్ ఎగిరి సోఫా కింద పడింది. తల్లిదండ్రి చెరో రెక్క పట్టుకుని అమ్మాయిని లేపి సోఫాలో కూచోబెట్టారు.

"అయ్యో! ఇదేమన్నా అపశకునమేమో!" అమ్మాయి తండ్రి అనుమానం వెలిబుచ్చాడు. తల్లి అయోమయంగా చూస్తోంది గంగాభవాని వైపు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Padamati+Suryodayam](http://kinige.com/book/Padamati+Suryodayam)**

*** * ***